# జనగామపై గులాబీ జెండా ఎగరాలే

## చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తాం

- ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా
- బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- నేటి దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి
- చేర్యాలలో రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి





చేర్యాల రోడ్‌షోలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చేర్యాల పట్టణంలో రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు

చేర్యాల, నవంబర్ 28: కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, జనగామపై గులాబీ జెండా ఎగురుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాలలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, సీనియర్ నాయకుడు జల్లి సిద్దయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి జీవో తీసుకువస్తానని, జనగామలో నాలుగు రోజులు, చేర్యాలలో రెండు రోజులు ఉంటూ ప్రజలకు సేవ చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. జనగామపై గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, బీఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు న్యాయం జరుగదన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు బీఆర్ఎస్ సర్కారు, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనుల మాత్రమే చెప్పామన్నారు. 5 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ కర్ణాటక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. జనగామ, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూలిమిట్ట, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించానని, పట్టణాలు, గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తానన్నారు.

### దీక్షాదివస్‌ను ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర సాధనలో సీఎం కేసీఆర్ నవంబర్ 29న దీక్షాదివస్ కార్యక్రమాన్ని చేపట్టి, పట్టుబట్టి తెలంగాణ సాధించారని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాలలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్‌ను పురస్కరించుకొని ఉద్యమ నేతగా సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. దీక్షాదివస్ రోజే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు తాటికొండ రాజయ్య తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, జుబేదాఖతూన్ ఎక్బాల్, యాట కనకమ్మాయాదగిరి, మంచాల కొండయ్య, శివగారి అంజయ్య, రంజితాకృష్ణమూర్తి, కిష్టయ్య, మానస, పావని, భిక్షపతి, రాజేశ్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28: మద్దూరు మండలంలోని లద్దునూరు, రేబర్తి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం జనగామ జిల్లా అబ్జర్వర్ పి.రమణ సరస్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30న జరిగే సాధరణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జనగామ జిల్లా అబ్జర్వర్ పి.రమణ సరస్వతి

## కొమురవెల్లి.. గులాబీమయం

కొమురవెల్లి, నవంబర్ 28: కొమురవెల్లి మండల కేంద్రంలో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మండల శ్రీరాములుతో కలిసి రోడ్డుషో నిర్వహించారు. చివరి రోజు ప్రచారంలో భాగంగా కొమురవెల్లికి వచ్చిన పల్లాకు బీఆర్ఎస్ శ్రేణులు బైకు ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి రోడ్డుషో గులాబీ శ్రేణులలో జోష్ నింపింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ సార్ల లతాకిష్టయ్య, ఏఎంసీ డైరెక్టర్ మెరుగు కృష్ణాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు బత్తిని నర్సింహులు, మెరుగు చిన్న కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్‌లు పడిగన్నగారి మల్లేశం, గొల్లపల్లి కిష్టయ్య, ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తలారి కిషన్, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, ముత్యం నర్సింహులుగౌడ్, ఏర్పుల మహేశ్ పాల్గొన్నారు.



పల్లా రోడ్‌షోకు బైక్ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

## ఆఖిరి రోజు.. బీఆర్ఎస్ జోరు



చేర్యాల: కడవేర్గులో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, నవంబర్ 28: బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నాయకులు బైక్ ర్యాలీలు, పాదయాత్రగా ప్రధాన వీధుల్లో తిరుగుతూ బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల నినాదాలు చేశారు. అనంతరం వార్డుల వారీగా నాయకులు వెళ్లి ప్రజలను కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.



కొమురవెల్లి: ఓటు అభ్యర్థిస్తున్న మహిళా నాయకులు

### మర్రిముచ్చాలలో ప్రచార జోరు

కొమురవెల్లి, నవంబర్ 28: ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు మండల వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని మర్రిముచ్చాలలో ఎంపీపీ తలారి కీర్తన, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు వంగరాణి, సర్పంచ్ బొడిగం పద్మ, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కొమురవెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు.

## పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 28: బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం బీఆర్ఎస్‌ను తిరిగి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, ఉప సర్పంచ్ మేక మాధవీ గోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, ఏఎంసీ డైరెక్టర్ మేక ఉమామహేశ్వర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గాగిల్లాపూర్‌లో ప్రచారానికి ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

కొమురవెల్లి, నవంబర్ 28: బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రోజురోజుకు ప్రజల నుంచి మద్దతు పెరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కొమురవెల్లి మండలానికి చెందిన 4వ వార్డు సభ్యుడు లింగంపల్లి నరేందర్‌తోపాటు సీపీఎంకు చెందిన సీనియర్ నాయకులు మేకల కృపాకర్, ఆరుట్ల మహేందర్, కడెం బాలకృష్ణా, దేశెట్టి కృష్ణ, సనాది వెంకటేశ్ మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సార్ల సురేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన రోడ్డుషోలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పల్లా గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్, ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, నాయకులు ముత్యం నర్సింహులుగౌడ్, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరు కనకమల్లేశం ఉన్నారు.




పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు